BHARATH SAMACHAR DIGITAL

6, అక్టోబర్ 2025, సోమవారం

భారత్ సమాచార్

రోడ్డు ప్రమాదాల నివారణకు కడెం పోలీసులు చర్యలు



భారత్ సమాచార్, నిర్మల్ జిల్లా: రోడ్డు ప్రమాదాల నివారణకు కడెం పోలీసులు చర్యలు చేపట్టారు. కడెం పోలీస్ స్టేషన్ పరిధిలో ధర్మాజీపేట మూలమలుపు వద్ద ఉన్న రహదారిపై చెట్లు ఏపుగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక, ఇటీవల ఒక రోడ్డు ప్రమాదం చోటుచేసుకుని ఒక వ్యక్తి ప్రాణం కోల్పోయాడు. ఈ ఘటనను దృష్టిలో ఉంచుకుని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, కడెం పోలీసులు గ్రామస్తులకు అవగాహన కల్పించి, గ్రామ ప్రజల సహకారంతో రహదారి పక్కన ఏపుగా పెరిగిన చెట్లను తొలగించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ మాట్లాడుతూ.. “రోడ్డు భద్రత అందరి బాధ్యత. ప్రజల సహకారంతో ఇలాంటి చర్యలు కొనసాగితే ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయి. కడెం పోలీసులు చూపిన చొరవ ప్రశంసనీయం” అని జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీసులు, ప్రజలను రోడ్డు భద్రతపై జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రమాదాలు నివారించేందుకు అందరూ భాగస్వాములవ్వాలని విజ్ఞప్తి చేశారు.

© 2025 Bharath Samachar